తెలంగాణ ప్రభుత్వం

# పౌరసరఫరాల శాఖ కార్యాలయం

సోమాజిగూడ, హైదరాబాద్ 500082

పత్రిక ప్రకటన : తేదీ : **05.11.2018**

## 5.74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

## గోనె సంచులు, ధాన్యం రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలి

## ఖరీఫ్ ధాన్య సేకరణపై డీసీఎస్ఓలతో సమీక్షించిన పౌరసరఫరాల శాఖ కమిషనర్

ఈ ఏడాది ఖరీఫ్‌లో 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పౌరసరఫరాల శాఖ లక్ష్యంగా పెట్టుకుందని, ఇందుకోసం 3233 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని పౌరసరఫరాల శాఖ కమిషనర్ శ్రీ అకున్ సబర్వాల్ తెలిపారు.

ఇప్పటి వరకు 1491 కొనుగోలు కేంద్రాల ద్వారా 84,624 మంది రైతుల నుంచి 5.74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, కనీస మద్దతు ధరకు సంబంధించి రూ. 465.55 కోట్లను ఆన్‌లైన్ ద్వారా రైతుల ఖాతాలోకి జమ చేశామని తెలిపారు.

ఖరీఫ్ ధాన్య సేకరణపై సోమవారం నాడు పౌరసరఫరాల భవన్‌లో జిల్లా పౌరసరఫరాల అధికారులతో సమీక్షించారు.

ఇటీవల నల్గొండ, సూర్యాపేట్, యాదాద్రి, నిజామాబాద్ జిల్లాల్లో కురిసిన వర్షాలతో అక్కడ నెలకొన్న పరిస్థితులపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.

రైతాంగానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా, నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోల్లు కేంద్రాల్లో ధాన్యం విక్రయించేందుకు రైతులు వేచిచూసే పరిస్థితి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, తేమ విషయంలో వారికి అవగాహన కల్పించాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాల్లో తేమకొలిచే యంత్రాలు, ప్యాడి క్లీనర్స్, విన్నోవింగ్ మిషన్లు, టార్పాలిన్లు, పాటు తాగునీరు, టాయిలెట్స్ వంటి కనీస వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా వీలైనంత త్వరగా రైసు మిల్లులకు తరలించాన్నారు.

ఇప్పటి వరకు నిజామాబాద్‌లో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు, నల్గొండ-78,949, కామారెడ్డి-74,627, యాదాద్రి-64,840, కరీంనగర్-38,426 మెట్రిక్ టన్నులు.. ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు.

ధాన్య సేకరణకు సంబంధించి ఈ నెల చాలా కీలకమైందని, దాదాపు 15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని, దీన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు అప్రత్తమంగా ఉండాలని కమిషనర్ ఆదేశించారు.

కొనుగోలులో దళారుల ప్రమేయం లేకుండా రైతులకు కనీస మద్దతు ధర **'ఏ' గ్రేడ్ క్వింటాలు రూ. 1770, సాధారణ రకం క్వింటాలు రూ. 1750** లభించేలా చూడాలని అన్నారు.

---

పౌరసరఫరాల శాఖ కార్యాలయం నుంచి జారీచేయబడినది.